ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జూలై 21, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## తల్లీ బైలెల్లినాదో..!

## బోనమెత్తిన భాగ్యనగరం

- హైదరాబాద్‌లో వైభవంగా బోనాల వేడుకలు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- 2,783 ఆలయాల్లో బోనాలకు 20కోట్లు: భట్టి

శివసత్తుల ఊరేగింపులు, పోతరాజుల విన్యాసాలు, తీన్మార్ డప్పులతో స్టెప్పులు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు, జానపద గీతాలు.. ఎటు చూసినా భక్త జనసందోహం, సందడే సందడి... వెరసి భాగ్యనగరం ఆదివారం ఆషాఢ బోనల జాతర శోభ సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ హైదరాబాద్ నగర వీధులన్నీ

2లో

## 23 నుంచి మోదీ విదేశాల పర్యటన



న్యూఢిల్లీ,: ప్రధాని మోదీ బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భారత్–యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదరనుంది. ముందుగా ఈనెల 23, 24 తేదీల్లో ప్రధాని యూకేలో పర్యటిస్తారు. అక్కడ బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో విస్తృతస్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా భారత్–యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సంతకం చేస్తారు. యూకే పర్యటన తర్వాత మోదీ మాల్దీవులకు వెళ్తారు. అక్కడ 26న జరిగే 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 2023లో అధికారంలోకి వచ్చాక మోదీ అక్కడికి వెళ్లడం ఇదే మొదటిసారి. గతేడాది మోదీపై, లక్షదీవులపై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో పాటు, చైనా అనుకూల వైఖరి వల్ల ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి.


# డీలిమిటేషన్‌పై బీజేపీని నమ్మలేం



- జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించింది దక్షిణాది రాష్ట్రాలే
- నియోజకవర్గాల పునర్విభజనలో ఆ రాష్ట్రాలకు తీవ్ర నష్టం
- మందబలం చూసుకుని బీజేపీ ఏమైనా చేస్తామంటే కుదరదు
- జైపూర్ టాక్ జర్నలిజం 9వ ఎడిషన్ చర్చలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్: ఉత్తర భారతదేశంలోని ఎంపీల సంఖ్యపై ఆధారపడి ఏర్పడే కేంద్ర ప్రభుత్వం.. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం ఎంపీలే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని తెలిపారు. జైపూర్‌లో జరుగుతున్న 'టాక్ జర్నలిజం'9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో కేటీఆర్ ఆదివారం మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని బీజేపీ ప్రభుత్వం చెబుతున్న మాటలను నమ్మలేమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచలేదని గుర్తుచేశారు. అడగకముందే వారి రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అస్సాంలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచారని మండిపడ్డారు. మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీ లన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని తెలిపారు. 'దేశంలో ప్రజాస్వామ్యం ఉంది. తనకు ఇష్టం వచ్చిన పనులు చేస్తానని బీజేపీ అనుకుంటే.. ఆ తర్వాత జరిగే పరిణామాలకు ఆ పార్టీ నే బాధ్యత వహించాల్సి ఉంటుంది'అని స్పష్టంచేశారు.

- మిగతా 2వ పేజీలో



## వరంగల్‌లో తెలంగాణ క్రీడాపాఠశాల

- వెంటనే విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు
- రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు

హైదరాబాద్: వరంగల్‌లో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించి.. అందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు క్రీడాశాఖ కార్యదర్శితో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం కడియం శ్రీహరి నేతృత్వంలో ఆదివారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసింది. ఈ బృందంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, మామిడాల యశస్వినిరెడ్డి, కేఆర్.నాగరాజులు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ చాలాసేపు మాట్లాడారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఒక్క స్టేడియం మాత్రమే ఉందని, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడల నిర్వహణకు ఉపయోగపడుతోందని, శిక్షణ కోసం కూడా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. వరంగల్ అన్ని వైపులా విస్తరిస్తున్న నేపథ్యంలో జనాభా పెరుగుతోందని, ఇందుకు అనుగుణంగా క్రీడా సేవల విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అవసరాలను తీర్చలేకపోతోందని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయడం ద్వారా ప్రత్యేక క్రీడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించొచ్చని, ఈ పాఠశాలు ఏర్పాటుకు అవసరమైన 20 ఎకరాల ప్రభుత్వ భూమి ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో అందుబాటులో ఉందన్నారు.

- మిగతా 2వ పేజీలో

## ఇది ప్రతీకార చర్య...

- మిథున్ రెడ్డి అరెస్ట్ పై జగన్ స్పందన
- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- రాజకీయ కుట్రగా అభివర్ణించిన జగన్
- ప్రజలకు అండగా నిలిచేవారిని అణచివేస్తున్నారని ఆగ్రహం





## తుది నివేదిక వచ్చేవరకు ఓపిక పట్టాలని హితవు

- జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- పాశ్చాత్యదేశాల మీడియాలో ఇష్టం వచ్చినట్టు కథనాలు ఇస్తున్నారన్న రామ్మోహన్ నాయుడు

2లో

ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు గురించి పాశ్చాత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీని ఇస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై తుది నివేదిక వెలువడే వరకు

- మిగతా 2వ పేజీలో




2లో

## 1 వరకు రిమాండ్

- రాజమహేంద్రవరం జైలుకు తరలింపు..
- ఇరు పక్షాల తరపున జోరుగా వాదనలు..
- రిమాండ్‌పై అభ్యంతరం చెప్పని ఎంపీ
- కోర్టు ప్రాంగణం వద్ద వైసీపీ నేతల యాగీ

2లో

# ప్రజాపాలనలో సిసి రోడ్డు శిలాఫలకమే ఫ్లెక్సీ బ్యానర్ గా మారిందిమరి రోడ్డు నాణ్యత పరిస్థితి ఏమిటి!

## తాజ్ పూర్ గ్రామంలో ఫ్లెక్సీ శిలాఫలకానికి దండేసి కొబ్బరికాయ కొట్టిన వైనం.?

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా మంత్రి , జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల పేర్లతో ఫ్లెక్సీ పై ప్రారంభం.? తాజ్ పూర్ ప్రజల్లో గందరగోళం.?




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సీసీ రోడ్డు ఓపెనింగ్ కు వచ్చిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శిలాఫలకాన్ని ప్రారంభించాల్సిన కార్యక్రమం కానీ అక్కడికి వచ్చాక తెలిసింది.? శిలాఫలకం బదులు ఫ్లెక్సీ కి కర్రలు కట్టి దానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టారు, తాజ్ పూర్ గ్రామ ప్రజలు అవాక్కయ్యారు, శిలాఫలకం బదులు ఫ్లెక్సీ కట్టారు రోడ్డు నాణ్యత ఎలా ఉంటుందో అని ఆందోళన చెందారు, ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు స్టేటస్, వాట్సప్, ఫేస్బుక్ ఇతర మాధ్యమాల ద్వారా ఈ ఫ్లెక్సీ శిలాఫలకాన్ని వైరల్ చేశారు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు నిలిపారు, గ్యాస్ సబ్సిడీ కొందరికి మాత్రమే, 2 యూనిట్ల ఉచిత కరెంటు కొందరికి మాత్రమే, న్యూట్రిషన్ పెట్టలేదు, కెసిఆర్ కిట్టు లేదు, మహిళలకు నెలకు 2500/హామీ లేదు, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం లేదు, గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ లేదు, బోయ బెస్ట్ లకు చాపల పెంపకం లేదు, యువతకు ఉపాధి లేదు, ఉద్యోగ అవకాశాలు లేవు, కనీసం సిసి రోడ్ల ఏర్పాటులో శిలాఫలకమే లేదని అపహాస్యం చేస్తున్నారు బిఆర్ఎస్ నాయకులు.!



# రాష్ట్ర హైకోర్టు సిజెగా జస్టిస్ ఎకె. సింగ్ ప్రమాణ స్వీకారం

జన్మించారు. ఆయన ముత్తాత(తల్లి కుటుబానికి చెందిన) జస్టిస్ బిపి సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. తాత జస్టిస్ శంభూప్రసాద్ సింగ్ పాట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. మేనమామలు జస్టిస్ బి. విశ్వేశ్వరప్రసాద్ సింగ్ 2001 నుంచి 2007 మధ్య, జస్టిస్ శివకీర్తి సింగ్ 2013 నుంచి 2016 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పని చేశారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బిఎ ఆనర్స్, ఎల్ఎల్బిలో పట్టా పొందారు. 1990లో బార్ కౌన్సిలలో నమోదు చేసుకుని, 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాద వృతి కొనసాగించారు. 2012 జనవరి 24న జార?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబర్ 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు జార?ండ్ హైకోర్టులో తాత్కలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17వ తేదీన పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# రాష్ట్రంలో భారీగా రైల్వే సేవల విస్తరణ

సాగిస్తుందని చెప్పారు. ఈ రైలును అహ్మదాబాద్ మీదుగా నడపాలని డిమాండ్లు వస్తున్నాయని, కానీ అహ్మదాబాద్‌లో కొన్ని నిర్మాణ పనుల వల్ల ప్రస్తుతం ఆ మార్గంలో నడపడం సాధ్యం కాదని తెలిపారు. మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైల్వేస్టేషన్లను ఆధునిక హంగులతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.720 కోట్లతో చేపట్టిన సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సహా సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

### శంకర్‌పల్లి టు కాజీపేట రైలు ప్రయాణం

శంకర్‌పల్లి: సంగారెడ్డి జిల్లాలోని ఐఐటీ హైదరాబాద్ స్నాతకోత్సవానికి శనివారం వచ్చిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్.. అక్కడ నుంచి కాజీపేటకు వెళ్లేందుకు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌కు వచ్చారు. అక్కడి నుంచి రైలులో కాజీపేటకు ప్రయాణించారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.



# నీ అంతు చూస్తాం..

## ఎంపీ రఘునందన్‌రావుకు మళ్లీ బెదిరింపు కాల్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ చేసిన ఆగంతకులు అంతు చూస్తామంటూ బెదిరించారు. ఇప్పటికే రఘునందరావుకు రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చిన సంగతి తెలిసిందే. మావోయిస్టుల పేరుతో 7297965748 నంబర్‌తో ఫోన్ కాల్ వచ్చింది. 'మరి కాసేపట్లో నిన్ను లేపేస్తాం. ఆపరేషన్ కగార్ ఆపండి. లేదంటే నీ ప్రాణాలు తీస్తాం. ఇప్పటికే మా టీంలు హైదరాబాద్‌లో ఉన్నాయి. దమ్ముంటే కాపాడుకో' అంటూ గతంలో కూడా అగంతకులు రెండు నెంబర్ల నుంచి రఘునందన్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. కాగా, ఈ రోజు సాయంత్రం లోగా నిన్ను చంపుతామంటూ.. మావోయిస్టు పేరుతో మధ్యప్రదేశ్ నుంచి మరో ఫోన్ కాల్ మరో ఫోన్ కాల్ వచ్చింది.. గత నెలలో రోజుల వ్యవధిలో రెండుసార్లు ఫోన్ కాల్స్ వచ్చాయి. తాజాగా మూడో సారి బెదిరింపు కాల్ వచ్చింది.

# ఎస్ఎల్‌బిసి పనులు త్వరలో ప్రారంభం



హైదరాబాద్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ చ ర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. సుమారు పది కిలో మీటర్ల దూరం సొ రంగమార్గం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా మారనున్న ఎస్–ఎల్‌బిసి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భా రత భూగర్భ సర్వే సంస్థ(జీ.ఎస్.ఐ)ల సహకారంతో పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపా రు. సొరంగం పనులలో అనుభవం ఉన్న మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్పల్ సింగ్‌ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా ని యమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వానకా లం పంటలకు సమృద్ధిగా నీటిని అందించేందు కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్దంగా సాగునీటిని అందించి అద్భుతమైన ఫలితాలు సాదించామని, వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖాధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే రాష్ట్రంలో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రస్తుత వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సాగునీటి విడుదల విషయంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తే ఎదురయ్యే పరిణామాలపై ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రధాన అనకట్టలతో పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. వర్షా కాలంలో సంభవించే భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కోరారు.



# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

మూడు నాలుగు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు.



# మెట్రో రెండో దశపై కేంద్రం నిర్లక్ష్యం

ఎదురవుతున్న సవాళ్లపై శనివారం పార్క్‌హయత్ హోటల్‌లో ప్రభుత్వం వివిధ పార్టీల ఎంపీలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కిరణ్ కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, అన్ని పార్టీల ఎంపీలు సహకరిస్తేనే మెట్రో రెండో దశను సాధించుకోగలమని చెప్పారు. తెలంగాణ కంటే చిన్న రాష్ట్రాల్లో మెట్రో నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని, మన రాష్ట్రంపై మాత్రం కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో మెట్రో మొదటి దశ నిర్మాణం చేపట్టిన ఎల్అండ్‌టీ సంస్థతో కలిసి రెండో దశపై ఎలా ముందుకెళ్తారని బీజేపీ ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రెండోదశ పూర్తయితే ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగి ఎల్అండ్‌టీకి కూడా ఆదాయం లభిస్తుంది. ప్రయాణికుల నుంచి టికెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎల్అండ్‌టీతో కలిసి ఎలా పంచుకుంటారు? విద్యుత్ భారం, నిర్వహణ ఖర్చులపై కూడా స్పష్టత రావాల్సి ఉంది'అని పేర్కొన్నారు. ఎంపీలు లేవనెత్తిన సందేహాలపై ఎన్వీఎస్ రెడ్డి వివరణ ఇచ్చారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ మహా నగరాన్ని రాజకీయాలకతీతంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ట్రిపుల్ ఆర్ పూర్తయిన తర్వాత హైదరాబాద్ లోపలి వైపున రవాణా వ్యవస్థను ఎంత అభివృద్ధి చేసుకుంటే ప్రపంచ స్థాయి నగరాలతో హైదరాబాద్ అంతగా పోటీ పడుతుందని అభిప్రాయపడ్డారు.



# మరో రెండు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్: సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు ఇలాగే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం గ్రేటర్ హైదరాబాద్ సమీప జిల్లాల్లో జోరు వాన నమోదైంది. హైదరాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, అదిలాబాద్ జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లాల కలెక్టర్లకు సూచించింది. నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు అంతంత మాత్రంగానే కురిశాయి. గత మూడు వారాలుగా వర్షాల జాడలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26.23 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 20.43 సెంటీమీటర్లు మాత్రమే కురిసింది.

# అంత నిస్సహాయ స్థితిలో ఏం లేను..

బతుకుతున్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు. వీధి పోరాటాలు మనకు అవసరం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని పల్లె లేదు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఆఫీస్ ఉంటుంది. నేను రాకముందు బీజేపీకి హుజురాబాద్‌లో కేడరే లేదు. నేను వచ్చాకే కరీంనగర్‌లో బీజేపీకి 50వేల మెజారిటీ. హుజురాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలో మనవాళ్లే ఉంటారు. కురుస స్వభావులను చూసి నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. కొత్త, పాత వాళ్ళు అనే భావన లేదు. ఉన్నదాంట్లో గుర్తించి మనకి పదవులు వస్తాయి. ఎవరి దయాదక్షిణ్యాలు మనకు అవసరం లేదు. కోవర్టులు రాజకీయాల్లోనే కాదు అన్నింట్లో ఉంటారు. వారి గురించి బాధపడకండి..

**హుజురాబాద్ వస్తా..** మీ వెంటే ఉంటా.. మిమ్మల్ని గెలిపించుకుంటా. ఇక నుంచి పదిరోజులకు ఒకసారి హుజురాబాద్ వస్తా. కార్యకర్తలు మరుగుజ్జులు కాదు.. కుంగిపోవద్దు. రోశయ్య ,కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి వాళ్ళతోనే కొట్లాడిన. సముద్రంలో తుపాను వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుంది. నాలాంటి వాళ్ళు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుంది. నేను ప్రజల నుంచి వచ్చిన వాడ్ని. ప్రజలే నాకు న్యాయ నిర్ణేతలు" అని ఈటల వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ కామెంట్లపై బీజేపీ శ్రేణుల్లో జోరుగా చర్చ నడుస్తోంది.

# పదేళ్లు సీఎంననడం అభ్యంతరకరం



నల్లగొండ: మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిపై మరోమారు విరుచుకు పడ్డారు. మరో పదేళ్ల పాటు తానే సీఎంనని రేవంత్ రెడ్డి ప్రకటించడంపై రాజగోపాల్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు'.. అని రాజగోపాల్‌రెడ్డి ఆ పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టించాయి.

## వనస్థలిపురం శాంతినగర్ కాలనీలో బోనమెత్తిన అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి సీతక్క

### - గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేసిన మంత్రి సీతక్క



ఎల్బీనగర్, 20 జూలై :వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అదివారం నిర్వహించిన ఆషాఢమాసం శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు హాజరైన తెలంగాణ ఆడపడుచు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను చెల్లిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు ధనసరి అనసూయ (సీతక్క) అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ కొండ పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కలను చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరై వారి కుటుంబ సభ్యులతో మంత్రి సీతక్క భోజనం చేశారు. చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి సీతక్కని ఘనంగా సత్కరించారు. ఎంఎల్సీ ఏవీఎన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, దేవాలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, పద్మారెడ్డి, వీరేశం, కృష్ణ రెడ్డి, యుగంధర్, బాలాజీనాథ్, కరుణాకర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ తో పలువురు పాల్గొన్నారు.



## త్రాగునీటి శుద్ధి కేంద్ర ప్రారంభం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి చేతులతో ప్రారంభోత్సవం

కల్వకుర్తి జూలై 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలం గానుగట్టు తండాలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిగతంలో ఇచ్చిన హామీ మేరకుఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ"3,00,000 (మూడు లక్షలతో) నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని,చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషిత నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటి పై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని చాలా తండాల్లో ఈ సమస్య నా దృష్టికి రావడం జరిగిందని,నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని అందించి, ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని అందులో భాగంగానే గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ.మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా గానుగట్టు తండాలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గత పర్యటనలో రూ.ఐదు లక్షల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించారని,మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా దాహార్తి తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోవైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ పత్యనాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్,స్థానిక నాయకులు లోక్య, భక్య,రాజు,బీక్య,పరమేష్, తరుణ్స్వామి తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ లయన్స్ క్లబ్ కి అవార్డుల పంట

### జిల్లా ఉత్తమ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా వస్కుల సత్యనారాయణ

దేవరకొండ జూలై 20 వార్త మిర్రర్ : దేవరకొండ లయన్స్ క్లబ్ విద్య వైద్య ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రథమ శ్రేణిలో నిలవడం జరిగిందని నల్గొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ యానాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో 2024 25 సంవత్సరానికి గాను మూడు విభాగాలలో అవార్డులను బహూకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి గాను అన్ని రంగాలలో అత్యుత్తమ సేవలు అందించి ఉత్తమ ప్రెసిడెంట్ గా లయన్ వస్కుల సత్యనారాయణ ఉత్తమ సెక్రెటరీగా సముద్రాల ప్రభాకర్ జడ్జీగా వనం బిక్షమయ్య లకు బౌకరించామని తెలిపారు. వీరితోపాటు క్లబ్బుకు 16 అవార్డులను కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తన అవార్డులో లయన్స్ క్లబ్ సభ్యుల సహకారం దాతల సహకారం మరువలేనిదని తెలిపారు. ప్రతి క్లబ్బు సైతం ప్రణాళికతో సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు పోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ , సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు , పగిడిమర్రి శ్రీనివాసులు లు పాల్గొన్నారు.

## కేశెట్టి సరోజ మృతదేహానికి ఘన నివాళులు

### కేశెట్టి దశరథ ను పరామర్శించిన మిత్రులు పలు పార్టీల నాయకులు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాచప్ప సమితి సభ్యులు, కేశెట్టి దశరథ తల్లి కేశెట్టి సరోజ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కేశెట్టి సరోజ మృతదేహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు, కేశెట్టి దశరథ కుటుంబాన్ని పరామర్శించి కేశెట్టి సరోజ అంతిమయాత్రలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, ఏండి అక్బర్ అలీ, గునిగంటి రాజు, ఏదుళ్ళ వెంకట్ రెడ్డి, బోయ శంకరయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొమిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు బిఆర్ఎస్ నాయకులు రసాల వెంకటేష్ సాగర్, చిలువేరు భిక్షం, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, వడ్డేపల్లి రాములు, ఉప్పల శ్రీను, చిలువేరు శంకర్, సనబోయిన చందు తదితరులు పాల్గొన్నారు

## సంస్థాన్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### తెలంగాణ ఉద్యమ రూపం మునుగోడు అభివృద్ధికి ప్రతిరూపం కర్నే ప్రభాకర్

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాచకొండ రవీంద్ర చారి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ జన్మదినం సందర్భంగా సంస్థాన్ లో కేక్ కట్ చేయించి తన అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు,

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాచకొండ రవీంద్ర చారి మాట్లాడుతూ కర్నే ప్రభాకర్ లో లక్ష్యశుద్ధి, సంకల్పశుద్ధి ఉండడం వలన వారు సాధించలేనిదంటూ ఏమీ ఉండదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటలో కీలక వ్యక్తిగా ఉద్యమ నేత కెసిఆర్ అనుచరుడిగా యువ ఉద్యమ నాయకుడిగా టిఆర్ఎస్ తొలి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా, టిఆర్ఎస్ రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యులు గా, శాసనమండలి సభ్యునిగా ప్రభుత్వ విప్ గా మన ప్రాంతాన్ని అభివృద్ధి పదంలో నిలిపిన నాయకుడు కర్నే ప్రభాకర్ అన్నారు. నాడు ఎన్నో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మన మునుగోడు ప్రాంత ఫ్లోరోసిస్ బాధితులను ఆదుకోలేదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కెసిఆర్ అనుచరుడిగా మన మునుగోడు ప్రాంతంలోని ఫ్లోరిసిస్ బాధల విముక్తి కోసం.! మిషన్ భగీరథ పథకం ద్వారా ఫ్లోరిసిస్ లేకుండా చేయడంలో కెసిఆర్ తో మన నాయకుడు ఉన్నాడనే విషయాన్ని గుర్తు చేశారు రాచకొండ రవీంద్ర చారి, ప్రతి కులానికి ఒక కమిటీ హాల్ ఉండాలనే ఉద్దేశంతో ప్రతి కాలనీకి సిసి రోడ్లు ఉండాలన్న ఉద్దేశంతో తను ముందుండి మన గ్రామంలోనే కాదు అనేక ప్రాంతాల్లో కులాలకు కమ్యూనిటీ హాల్ లను, కాలనీలో సిసి రోడ్లను, నూతన గ్రామ పంచాయతీలను, ఏర్పాటుచేసిన ఘనత కర్నె ప్రభాకర్ అని కొనియాడారు. బిఆర్ఎస్ నాయకులు భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ ,కొండ గిరి గౌడ్, రామాలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు, తెలంగాణ బిక్షం, కొండూరి ముత్యాలు, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, విద్యార్థి నాయకులు గుండమల్ల సతీష్, బేకరీ రమేష్, ఉప్పల ఆంజనేయులు, ఉప్పల శీను, డాక్టర్ లింగస్వామి, పాత్రికేయులు ప్రభాకర్, సుధాకర్ , కొండూరి ముత్యాలు,బిఆర్ఎస్ నాయకులు, కర్నే అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంగా శ్రీ పోచమ్మ తల్లికి బోనంపెట్టిన శ్రీనివాస కాలనీ భక్తజనం





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీ లో ఆషాడం మాసం బోనాల పండుగ సందర్భంగా హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీలో బోనాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. రాఘవేంద్ర కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి నైవేద్యాలను సమర్పించారు.కాలనీ పెద్దలు, యువత, మహిళలు , చిన్నపిల్లలు సైతం సంప్రదాయ వేషధారణలో భాగమై బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకున్నారు, కాలనీ కమిటీ నాయకులు ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేశారు, అమ్మవారిని దర్శించుకున్న రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు మద్ది ప్రభాకర్ రెడ్డి, బాలాజీ బైక్ జోన్ అధినేత సమ పవన్ రెడ్డి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ నగర్, రామ్ రెడ్డి, రాఘవేంద్ర కాలనీ కమిటీ సభ్యులు, శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజారులు వచ్చిన భక్తులకు ప్రత్యేకంగా హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండి

### వైశ్య వికాస వేదిక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ



దేవరకొండ జూలై 20 వార్త మిర్రర్ ఆర్యవైశ్యులు కేవలం సమాజ సేవలోనే కాకుండా రాజకీయాలను కూడా శాసించే విధంగా రాణించాలని వైశ్య రాజకీయ రణభేరి వ్యవస్థాపకులు , మలిదశ ఉద్యమకారులు డా.కాచం సత్యనారాయణ తెలిపారు. దేవరకొండ లో శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఆగస్టు 3న జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభ పోస్టర్ను మాజీ నల్గొండ జిల్లా అధ్యక్షులు పానుగంటి మల్లయ్య మరియు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు కేవలం ఆర్యవైశ్యుల ఓటు బ్యాంకు ను మాత్రమే వాడుకొని పబ్బం గడిపారని తెలిపారు. ఆర్యవైశ్య జనాభా ప్రకారం ఆర్యవైశ్యులకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రేపు జరగబోవు ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పోరాటాలకు ఖిల్లా అని, ఆగస్టు 3న హైదరాబాదులో జరిగే రాజకీయ రణభేరి సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి పాలకులకు మన సత్తా ఏమిటో చూపాలన్నారు. పార్టీలకతీతంగా జరుగు ఈ రణభేరి సభకు పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు శ్రీ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు శివాలయం కార్యదర్శి శిల వెంకన్న వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ గార్లపాటి దామోదర్ వాసవి క్లబ్ కోశాధికారి గుడుకుల పుల్లయ్య అతూకూరు ఆంజనేయులు నీలా శేఖర్ బుక్క ఈశ్వరయ్య బెలిదే మాధవి రవీందర్ సంతోష్ వాసవి మహిళా సభ్యులు చిదెళ్ళ శ్రీదేవి మాధవి సంతోషి పద్మ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ మంత్రి కి వినతిపత్రం

మిర్యాలగూడ, జూలై 20:- (వార్త మిర్రర్) రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత, పంట రుణాలు, రుణమాఫీ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఎఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, ఎఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి, హంసరెడ్డి, ఎఐఎడబ్లుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, పోతుగంటి కాశి, కిరణ్, ఇమ్మానుయేల్ వినతిపత్రం ఉన్నారు






## శ్రీరామ్ నగర్ లో ఘనంగా బోనాలు ఉత్సవాలు..

కొండాపూర్ వార్త మిర్రర్ : శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు.. శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శ్రీరాంనగర్ కాలనీ నందు ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కొండాపూర్ శ్రీరాంనగర్ లో బాలరామ్,సందీప్ యాదవ్,ధనుష్ యాదవ్ తడితురుల , ఆధ్వర్యంలో బోనాలు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది, కాలనీ వాసులు పెద్ద ఎత్తున్నా మహిళలు,పిల్లలు కాలనీలో వున్నా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది.



## ఘనంగా బోనాల పండగ సంబరాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : బోనాల పండుగ పురస్కరించుకొని మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో నీ పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. డప్పు చప్పులతో అమ్మవారికి బోనాలు సమర్పించి వారి ఒక కోరికలు నెరవేర్చుకున్న భక్తులు.





## కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో 18 పథకాలు 18 రోజులలో ప్రజలకు వివరిస్తాము

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ జూలై 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మాడుగులపల్లి, అడవిదేవులపల్లి మండలాల్లోని ప్రతీ గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలన సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజాపాలన సాగిస్తున్న దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అయ్యామని అన్నారు. సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతీ గ్రామాన గడప గడపకు తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నాయకులు పొదిల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి నాగునాయక్, మాజీ సర్పంచ్ సూర్నాయక్, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## పూర్వవిద్యార్థులఆత్మీయసమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూలై 20 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1999-2000)ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున అల్లీపూర్ ఎద్దండి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు, అందరూ కలిసి చదువు చెప్పిన గురువులను సాలువాతో ఘనంగా సత్కరించారు. చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంబారి వెంకటేష్, సిరిపురం రాజ్ కుమార్, శివకుమార్, బోధనపు నటరాజ్, అనుమల్ల మహేష్, గొడ్డండ్ల రాజశేఖర్, బొమ్మకంటి రఘు, మిట్టపల్లి రవి కిరణ్, ఒరుగంటి రవి, రేపాక రాజ్ కుమార్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటుతున్న ఇసుక మాఫియా

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక
- ప్రయాణికులను మింగేస్తున్న మితిమీరిన వేగం
- తెర వెనుక బడా నేతలు.. తరలుతున్న చర్యలు శూన్యం




కల్వకుర్తి జూలై వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తుంది. ఇదే అదునుగా చూసిన బడా నేతలు అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా నియోజకవర్గాలను దాటిస్తున్నారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రఘుపతి పేట, ఉల్పర, చింతపల్లి, నుంచి పెద్ద మొత్తంలో ఇసుకను తవ్వి ఇతర ప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం వ్యాపారులకు ఇసుక దందా కాసుల వర్షం కురిపిస్తోంది. చట్ట ప్రకారం వాహనాలను జప్తు చేయడంతో పాటు జరిమానా విధించాలి.కానీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసే నాథుడే కరువయ్యాడు. ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు వాహనానికి ఇంతా అంటూ మాముళ్లు దండుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ అక్రమ వ్యాపారంలో కొందరు రాటుదేలి ఈ వ్యాపారాన్ని ఉపాధిగా చేసుకొని దర్జాగా సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్వకుర్తి కేంద్రం మీదుగా నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తరలిస్తున్నారు. ఈ అక్రమ దందాను కట్టడి చేయడంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు పట్టనట్టు వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది. మితిమీరిన వేగంతో టిప్పర్ లు ప్రయాణికులకు ఇబ్బందిని కలిగిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహిళల అభ్యున్నత కు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### మహిళా సంఘాలకు రుణాల చెక్కులను, రేషన్ కార్డులు ఎమ్మెల్యే,కలెక్టర్ చేతుల పై పంపిణీ






కల్వకుర్తి జూలై 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో సికెఆర్ ఫంక్షన్ లో వెల్దండ, చారగొండ, మండలాల మహిళల సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్లు కరెంటు ఉచితం,ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ ఇలాంటి అనేకమైన వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటి రూపొందించి నిరుపేదలైన ప్రజలకు అందించడం జరుగుతుంది తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన ప్రజల కోసం ప్రజలకు ఇల్లు ఉండాలని సొంతింటి కల నెరవేరాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఇందిరమ్మ ఇళ్లలో ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేయడం జరిగింది. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు తొందరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలి కోరారు. రానివాళ్లు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు.ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. పురుషులతో సమానంగా మహిళలు కూడా అంది రంగాల్లో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయాలని అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించి మహిళలకు మహిళా సంఘాల గ్రూపుల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలను అందించడం జరుగుతుంది. వాటి ద్వారా మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలి అదేవిధంగా ఆర్టీసీ బస్సులను కూడా మహిళలకు అందించడం జరిగింది....అదే విధంగా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి ఇలా చిన్న సంస్థల నుండి పెద్ద సంస్థలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగినప్పుడే వారు కూడా కోటీశ్వరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వోలు, ఆర్డీవో, పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు,హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, మహిళా సంఘాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారికున్న స్థలంలో ఉండే నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు

మిర్యాలగూడ జూలై 20:-( వార్త మిర్రర్) ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ లబ్ధిదారులు వారికున్న ఇంటి స్థలాలలోనే ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని బంటు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిడిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ప్రతిపాదించిన ఇంటి స్థలంలో ఇండ్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వ అధికారులు చెప్పటం జరుగుతుంది ఇండ్లు శాంక్షన్ అయిన వారిలో చాలామందికి ఇంటి స్థలం తక్కువ ఉండటం వలన నిర్మాణం చేయలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వారి దగ్గర ఉన్న ఇంటి స్థలంలో నిర్మాణాలు 4 ప్రభుత్వ అధికారులు పర్మిషన్ ఇవ్వాలని వారన్నారు గతంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పుడు వారికున్న స్థలాల్లోని ఇల్లు నిర్మాణం కొరకు పర్మిషన్ ఇచ్చినారని ఇప్పుడు కూడా అదే స్థాయిలో ఆలోచించి కట్టుకునే వాళ్లందరికీ పర్మిషన్ ఇవ్వాలన్నారు. గతంలో ప్రభుత్వం కూడా 90 గజాలు ఇంటి స్థలాలు ఇచ్చిందని దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఇండ్ల నిర్మాణం చేసుకునేవారికి వారికున్న ఇంటి స్థలంలో అవకాశం కల్పించాలని వారు అన్నారు అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యాంలోకి 566 అడుగుల నీరు వచ్చినాయని వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని వారన్నారు ఎడమ కాలవకు అక్కడక్కడ లైనింగ్ పనులు చేస్తున్నారు, పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శులులు అంజన్నపల్లి రామలింగం, జిల్లా యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దాసర్ల దుర్గమ్మ ఎర్రబోతు పద్మ డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి వల్లంపట్ల వెంకన్న మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే.షమీం? మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరిలు పాల్గొన్నారు.




## బీసీ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మిర్యాలగూడ జూలై 20:- (వార్తా మిర్రర్) బిసి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం పాలిటెక్నిక్ కాలేజీలో చదివే విద్యార్థుల ఫీజులు భారీగా పెంచారని గతంలో రూ.14,900 ఉన్న ఫీజును ఈసారి ఏకంగా రూ.39,000 వేలకు పెంచారని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించలేమని పెరిగిన ఫీజులను బీసీ విద్యార్థులే భరించాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం అంటే ఫీజు రీయంబర్స్మెంట్ కు తూట్లు పొడవడమేనన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థుల విషయానికొచ్చే సరికి సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీల పక్షాన నిలబడి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని లింగంగౌడ్ కోరారు



## ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 9 ... మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు మీర్పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, భూపేష్ గౌడ్,శీను నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ లు ఇవ్వాలి : దబ్బటి శేఖర్



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 20: చౌటుప్పల్ మండలంలోని కుటుంబ యజమాని (భర్తను )కోల్పోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు ఆసరా పింఛన్ అందడం లేదు. అనంతరం సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ అర్హులైన వారికి అందరికీ ఆసరా పింఛన్ ఇవ్వాలని అన్నారు. ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటు కాలయాపన చేస్తూనా అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



## రేణుక ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 9 ... ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఎల్ బి నగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ ద్వారకామాయి నగర్ కాలనీ, వనస్థలిపురం డివిజన్ హుడా కాలనీ, ప్రశాంత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీ, శ్రీరామ హిల్స్, కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ కాలనీలలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయం లలో నిర్వహించిన బోనాల వేడుకలలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆర్యవైశ్యుల వనభోజనం మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 20 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మూట పెల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆషాడ మాస వనభోజన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 100 మంది కుటుంబ సభ్యులంతా కలిసి ఒకే చోట చేరి ఆటపాటలతో సరదాగా గడిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారి అయిత మాధవి. తదితరులు పాల్గొన్నారు.



## దున్నపోతుల గండి

## ఎత్తిపోతల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ జూలై 20:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల శివారులోని దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. పథకం పనులపై ఆరా తీశారు. పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు చివరి భూములు సుమారు 12,236 ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంగా పథకం ప్రారంభించామని, ఆలస్యం చేయకుండా పూర్తి చేసి రైతులకు అందించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ లున్నారు.



## బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ముద్దగౌని లక్ష్మి ప్రసన్న

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 9 ...ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్, యస్ కె డి నగర్ చౌరాస్తా, సాయిరాం కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, స్నేహమయి నగర్, పాపిరెడ్డి కాలనీ కాప్రాయి చెరువు కట్ట మైసమ్మ, వనస్థలిపురం డివిజన్ కాంప్లెక్స్ లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం లలో నిర్వహించిన బోనాల వేడుకలలో బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## అనంతరం గ్రామంలో మారెమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం అనంతారం గ్రామంలో శ్రీ శ్రీ మారెమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతరం గ్రామ దేవత మారెమ్మ తల్లికి బోనాల మహోత్సవంలో మహిళలు సమర్పించే బోనాలను నైవేద్యంగా సమర్పించి ఎంతో భక్తిశ్రద్ధలతో మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడం డప్పు చప్పుళ్ళు, శివసతులతో ఘనంగా నిర్వహించారని ఆ మారెమ్మ తల్లి ఆశీర్వాదాలు ఈ గ్రామానికి ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు, ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల విద్య కోసం ఏ ఫండ్ బెటర్?

**రాజేశ్.. మ్యూచువల్ ఫండ్స్‌కు కొత్త. తన కుమారుడి ఉన్నత విద్య కోసం రాబోయే 12 ఏండ్లపాటు నెలకు రూ.5వేల చొప్పున పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే ఏ మ్యూచువల్ ఫండ్ స్కీంను ఎంచుకోవాలో తెలియక సతమతమవుతున్నాడు. ఈ అయోమయం ఒక్క రాజేశ్‌కే కాదు.. విద్య, సొంతిల్లు, రిటైర్మెంట్ ఫండ్ తదితర లక్ష్యాల సాధన కోసం పెట్టుబడి మార్గాలను అన్వేషిస్తున్న ఇంకా ఎందరిదో. మరి మార్కెట్, ఆర్థిక నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.**



### ఇది గుర్తుంచుకోండి

ముందుగా మీ పిల్లలను ఏం చదివించాలనుకుంటున్నారో.. దానికి ప్రస్తుతం అవుతున్న ఖర్చెంతో తెలుసుకోవాలి. ఆ మొత్తానికి 6 నుంచి 8 శాతం చొప్పున వార్షిక ద్రవ్యోల్బణం కలపాలి. పన్నులు ఇతరత్రా వ్యయాలనూ లెక్కించి ముందుకెళ్తే మరీ మంచిది. ఉదాహరణకు మీరు కోరుకుంటున్న కోర్సుకు ఇప్పుడు రూ.10 లక్షలు అవుతుందని అనుకుందాం. దీనికి 6 శాతం వార్షిక ద్రవ్యోల్బణాన్ని 12 ఏండ్లకు జోడిస్తే సుమారు రూ.20.12 లక్షలు అవుతుంది. కాబట్టి ఈ మొత్తం కోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) కింద 12 ఏండ్లు ప్రతి నెలా పెట్టుబడిగా మీరు రూ.6,244 పెడితే సహజంగా అందే 12 శాతం ప్రతిఫలంతో ఆశించిన నగదును సమకూర్చుకోవచ్చు. మీరు పెట్టే పెట్టుబడి రూ.8,99,136. రాబడి రూ.11,13,006.58. మొత్తం రూ.20,12,142.58 పొందవచ్చు. ఈ రకమైన రాబడులను అందించే మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మార్కెట్‌లో ప్రస్తుతం చాలానే ఉన్నాయి. అనేక బ్యాంకులు, ఇతరత్రా సంస్థలూ వాటిని అందిస్తున్నాయి. ఒక్కసారి పరిశీలించి, మీకు అనువైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ ఒడిదుడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి మీ రిస్క్ ప్రొఫైల్‌నుబట్టి ఓ నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. ఇందుకు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్, మ్యూచువల్ ఫండ్ సలహాదారులను సంప్రదించడం చాలా మంచిది. తద్వారా మరింత మెరుగైన ఫలితాలను అందుకోవచ్చు. కాగా, కన్జర్వేటివ్ రిస్క్ ప్రొఫైలైతే లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను, మాడరేట్ రిస్క్ ప్రొఫైలైతే మల్టీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌ను ఎంచుకోవడం మేలని మార్కెట్ పండితులు సూచిస్తున్నారు.

# బుల్‌ట్రెండ్‌లోనే మార్కెట్




వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలతో యూఎస్ ఫెడ్ మరింత బలాన్ని ఇవ్వడంతో నెలరోజులుగా జరుగుతున్న మార్కెట్ ర్యాలీ మరింత స్పీడందుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ-50 ఇండెక్స్ గతవారంలో 488 పాయింట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 21,457 పాయింట్ల వద్ద నిలిచి, వరుసగా ఏడో వారంలో సైతం లాభాలతో ముగిసింది. ఈ వారంలో కూడా బుల్‌ట్రెండ్ కొనసాగుతుందన్న అంచనాల్ని మెజారిటీ టెక్నికల్ అనలిస్టులు వెల్లడించారు. గ్యాప్ అప్ ఓపెనింగ్‌లతోపాటు ఇంట్రాడే ఒడిదుడుకులు తక్కువగా ఉండటం బుల్‌ట్రెండ్ పటిష్ఠతను సూచిస్తున్నదని సామ్కో వెంచర్స్ సీఈవో జిమిత్ మోదీ తెలిపారు. దాదాపు అన్ని రంగాల షేర్లూ ర్యాలీలో పాలుపంచుకోవడం, ముఖ్యంగా ఐటీ, కొన్ని బ్యాంకింగ్ దిగ్గజాలు వేగంగా పెరగడం మరింత అప్‌ట్రెండ్‌కు సంకేతమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా చెప్పారు. ర్యాలీని మిస్ అయ్యామన్న ఇన్వెస్టర్ల భావన, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో మార్కెట్లో మూమెంటం కొనసాగుతుందని యాక్సిస్ సెక్యూరిటీస్ టెక్నికల్ అనలిస్ట్ రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. మార్కెట్ తగ్గుదల కొనుగోళ్లకు అవకాశమని ట్రేడర్లు, ఇన్వెసర్లకు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ టెక్నికల్, డెరివేటివ్ అనలిస్ట్ కునాల్ షా సూచించారు.

### మద్దతు శ్రేణి 21250-21,300

ఆప్షన్ రైటింగ్ యాక్టివిటీ ప్రకారం ఈ వారం నిఫ్టీకి 21250-21,300 శ్రేణి తక్షణ మద్దతు అందించవచ్చని, 21,500-21,600 పాయింట్ల శ్రేణి వరకూ పెరగవచ్చని రాజేశ్ పాల్వియా విశ్లేషించారు. ఈ శ్రేణిని దాటితే 21,800 వరకూ ర్యాలీ జరిగే ఛాన్స్ ఉంటుందన్నారు. పటిష్ఠమైన మూమెంటం నిఫ్టీని 21,700-22,000 పాయింట్ల స్థాయికి నడిపిస్తుందని కునాల్ షా అంచనా వేశారు. స్వల్పకాలిక కరెక్షన్లను క్వాలిటీ షేర్ల కొనుగోలుకు ఉపయోగించుకోవాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ అనలిస్ట్ సుభాష్ గంగాధరన్ సూచిస్తూ సమీప భవిష్యత్‌లో మరింత పెరుగుదలను మార్కెట్ టెక్నికల్స్ వెల్లడిస్తున్నాయని వివరించారు.

# 20 నుంచి కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్..

దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ కియా ఇండియా తన ఎస్‌యూవీ కియా సొనెట్ అప్‌డేటెడ్ వర్షన్ కియా సొనెట్ ఫేస్‌లిఫ్ట్ కారును వచ్చే ఏడాది మార్కెట్లో ఆవిష్కరించనున్నది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్)తో వస్తున్న కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ ప్రీ బుకింగ్స్ ఈ నెల 20 నుంచి ప్రారంభం అవుతాయి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ300 మోడల్ కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది. 2019లో సెల్టోస్, 2020లో కార్నివాల్ ఎంపీవీ తర్వాత కియా మార్కెట్లోకి తెచ్చిన కారు సొనెట్.. కియా మోటార్స్ కార్ల విక్రయాల్లో కీలక భూమిక పోషిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో గల ప్రొడక్షన్ యూనిట్ ద్వారా సెల్టోస్, కార్నివాల్, సొనెట్ ఆవిష్కరించిన కియా ఇండియా.. సొనెట్ ఫేస్ లిఫ్ట్ కూడా ఇక్కడ నుంచే మార్కెట్లోకి తేనున్నది. తాజా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు ఎల్‌ఈడీ లైట్ బార్ కనెక్ట్ టూ టెయిల్ లైట్స్ ఉంటుంది. ఎనిమిది సింగిల్ టోన్ కలర్ ఆప్షన్లలో లభించనున్నది. ఎక్స్ లైన్ వేరియంట్ టూ డ్యుయల్ టోన్ కలర్స్ లో వస్తుంది. ఆలీవ్, వైట్, సిల్వర్, గ్రే, బ్లాక్, రెడ్, బ్లూ, క్లియర్ వైట్, రెడ్ విత్ బ్లాక్ రూఫ్, వైట్ విత్ బ్లాక్ రూఫ్ డ్యుయల్ టోన్ కలర్స్ ఉంటాయి. సొనెట్ ఫేస్ లిఫ్ట్ 10.25 అంగుళాల మెయిన్ టచ్ స్క్రీన్ డిస్ ప్లే, 10.25 అంగుళాల ఎల్ సీడీ డ్రైవర్ డిస్ ప్లే యూనిట్ ఉంటాయి. ఈ కారు 360-డిగ్రీల కమెరా రేర్ వ్యూ, స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్, సెవెన్ స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, కియా కనెక్ట్ స్కిల్ విత్ అమెజాన్ అలెక్సా తదితర ఫీచర్లు ఉంటాయి. ఫార్వర్డ్ కొల్లిషన్ వార్నింగ్ , అవాయిడెన్స్ అసిస్ట్, లేన్ కీప్ అసిస్ట్ వంటి అడాస్ ఫీచర్లతో వస్తోంది కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్. కియా సొనెట్ ఫేస్ లిఫ్ట్ కారు రెండు పెట్రోల్, ఒక డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజన్ గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 172 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ 81 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.5 లీటర్ల సీఆర్డీఐ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 113 బీహెచ్పీ, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, 6-స్పీడ్ ఐఎంటీ, సెవెన్ స్పీడ్ %--% డీసీటీ యూనిట్ కలిగి ఉంటాయి.




# పొదుపు ఖాతాపై నిఘా

మనలో చాలామందికి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువే సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్స్ ఉంటాయి. వీటిల్లో తరచూ నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ కూడా ఉండనే ఉంటాయి. ఇంటి కంటే బ్యాంక్ పదిలమని కొందరు.. అవసరమున్నప్పుడు తీసుకోవచ్చు అప్పటిదాకా ఖాతాలో ఉండే నగదుకు వడ్డీ వస్తుందని ఇంకొందరు భావించి డిపాజిట్లు చేస్తూ ఉంటారు. అయితే ఈ పొదుపు ఖాతాల్లో లావాదేవీలకు ముఖ్యంగా డిపాజిట్లకూ ఓ పరిమితి ఉంటుందని మీకు తెలుసా? ఈ పరిమితి దాటితే మీరు ట్యాక్స్ పేయర్ పరిధిలోకి వస్తారని గమనించారా? అసలు ఆదాయ పన్ను (ఐటీ) నియమ, నిబంధనలు ఏం చెప్తున్నాయి. నల్లధనాన్ని నిరోధించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టేట్‌మెంట్లను సబ్మిట్ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిందని ట్యాక్స్ నిపుణులు చెప్తున్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నిర్దేశిత మొత్తాన్ని మించి లావాదేవీలు జరిగినైట్టైతే ఆ వివరాలను ఈ స్టేట్‌మెంట్లలో ఆయా సంస్థలు తెలియజేయాల్సి ఉంటుంది. పొదుపు ఖాతాల్లో నగదు వేసినా, తీసినా.. షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు పెట్టినా.. క్రెడిట్ కార్డు ఖర్చులు, విదేశీ కరెన్సీల కొనుగోలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఇలా ఏం జరిగినా ఐటీ శాఖకు తెలిసిపోతుంది.

### రూ.10 లక్షలు దాటితే..

రోజులో లక్ష రూపాయలు, ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల రూపాయలు ఎవరికైనా చెందిన ఒకటి లేదా అంతకుమించిన సేవింగ్స్ అకౌంట్స్‌ల్లో డిపాజిట్ లేదా విత్‌డ్రా అయితే ఐటీ శాఖకు బ్యాంకింగ్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు ఆ వివరాలను తెలియపర్చాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చెప్తున్నది. అయితే కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో ఇది వర్తించదు. కరెంట్ ఖాతాకు ఈ పరిమితి రూ.50 లక్షలు, ఆపైనే ఉన్నది. కాగా, ఈ లావాదేవీలకు కారణమైన నగదు ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందనే ఆర్బీఐ ఈ పరిమితుల్ని తీసుకొచ్చింది.




### 114ఈపై అవగాహన ఉండాలి

ఐటీ సెక్షన్ 1962లోని 114ఈ నిబంధన కిందే సేవింగ్స్ ఖాతాల్లోని పరిమితికి మించిన లావాదేవీలను ఐటీ శాఖకు బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు చెప్తున్నాయి. అందుకే 114ఈపై అవగాహన ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అకౌంట్స్ నుంచి జరిగే ఆదాయ, వ్యయాలకు సంబంధించినదే ఈ రూల్. బ్యాంక్ ఖాతా సేవల్ని అందించే ప్రతీ బ్యాంకింగ్ సంస్థ, సహకార బ్యాంకులకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం వర్తిస్తుంది. కాబట్టి నిబంధనలకు విరుద్ధంగా ఏ లావాదేవీని బ్యాంకర్లు, ఎన్‌బీఎఫ్‌సీలు దాచవు. సేవింగ్స్ ఖాతాల్లో మీరు వేసే, తీసే నయాపైసా లెక్కలోకి వస్తుంది. పరిమితి దాటితే పన్ను నోటీసులు ఖాయం. అధికారులకు సమాధానం చెప్పి, అవసరమైతే పన్నులు చెల్లించాల్సిందేనని మరువద్దు.